


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 107, పేజీలు - 08

శుక్రవారం, ఆగస్టు 16, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## గెలుపు పొందు వరకూ అలుపు లేదు మనకు

**- ఎర్రకోట నుంచి భవిష్యత్ ప్రణాళిక వివరించిన ప్రధామంత్రి మోదీ**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో నెలకున్న పరిస్థితులతో పాటు దేశంలోని పలు అంశాలను ప్రధాని ప్రస్తావించారు. మూడవసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఒక పార్టీకి ప్రజలు కల్పించారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాల్లో తనకు ఒకే ఒక సందేశం కనిపిస్తోందన్నారు. ప్రతి వ్యక్తికి సేవ, ప్రతి కుటుంబానికి సేవ, ప్రతి ప్రాంతానికి సేవ చేస్తూ అభివృద్ధిలో కొత్త శిఖరాలు చేరుకోవాలనే సందేశం ప్రజలు ఇచ్చారన్నారు. ఇలాంటి తీర్పు ఇచ్చిన ప్రజలకు తాను కృతజ్ఞత తెలియజేస్తున్నట్టు



పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సృష్టించిన కష్టాల మధ్యే భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను వేగంగా విస్తరించిందని ప్రధాని మోదీ అన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినప్పుడే దేశానికి దిశానిర్దేశం చేసినట్లన్నారు. నేడు దేశం మొత్తం త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందని ప్రతి ఇంటిలో మూడు రంగుల జెండా ఎగురుతోందన్నారు. కులము, ఎక్కువ తక్కువ తేడా లేదు అందరూ భారతీయులేనని సందేశాన్ని చాటిచెప్పామన్నారు.ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు మోదీ. ప్రతి పని, సౌకర్యం కోసం ప్రభుత్వానికి చేయి చాచే పని లేదన్నారు ప్రధాని మోదీ. నేడు ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి నీరు, గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. ఇవి చిన్నచిన్నవే అయినా ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రతిష్ట పెరిగిందన్నారు. 2047

6లో

## బీఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆగం చేసింది

**- గోల్కొండ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక వడ్డీలకు రుణాలు తీసుకొచ్చి ప్రజల నెత్తిన భారీ భారాన్ని మోపిందని సీఎ రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన గోల్కొండో జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అధిక వడ్డీకి రుణాలు తీసుకొచ్చి ప్రజల నెత్తిన భారం మోపలేమని చెప్పారు. రాష్ట్ర అప్పులను ఒక విధానంలో పెట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఈ విషయంలో ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా తను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాయని సీఎం తెలిపారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో చర్చలు రాష్ట్ర అభివృద్ధికి తక్కువ వడ్డీ రేటుతో ఆర్థిక సహాయాన్ని చేయడానికి సిద్ధంగా ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. అధిక వడ్డీ రేట్లతో నిధులు రుణాలు తీసుకోవడం, ప్రజలపై భారీ భారం పడటం వంటి తప్పులను తమ ప్రభుత్వం చేయదన్నారు. తెలంగాణ ఏర్పడే సమయంలో మొత్తం రాష్ట్ర అప్పు రూ .75,577 కోట్లుగా ఉండేదని.. ఇది గత ఏడాది డిసెంబర్‌లో రూ .7 లక్షల కోట్లకు పెరిగిందన్నారు.ప్రభుత్వం రాష్ట్ర ఆర్థికంపై శ్వేతపత్రాన్ని విడుదల చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి

6లో

## ఏపీలో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం

**- గుడివాడలో స్టార్ట్ చేసిన సీఎం చంద్రబాబు**



**గుడివాడ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన అన్న క్యాంటీన్‌లు ప్రారంభమయ్యాయి. గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు అక్కడ అందరితో కలిసి భోజనం చేశారు. తొలి విడతగా వంద అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నారు. గుడివాడలో తొలి క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. మిగతా 99 రేపటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. గుడివాడలో జరిగిన ప్రారంభోత్సవానికి

6లో

## ఐదేళ్లలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి తెస్తాం

**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చంద్రబాబు**
**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**
**- సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు**

**అమరావతి (ప్రశ్నన్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం పోలీసుల నుంచి సీఎం గౌరవ వందనం స్వీకరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు చంద్రబాబు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందించేందుకు కట్టుబడి ఉంటామని.. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరిస్తున్నామని.. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టామన్నారు. 100 రోజుల ప్రణాళిక టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నామన్నారు చంద్రబాబు. ఉమ్మడి రాష్ట్ర విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా

6లో



## సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌ను ప్రారంభం

**- ప్రజలకు అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి**
**- 3.29 లక్షల ఎకరాలకు నీరు - నెరవేరిన ఏళ్లనాటి కల**



**భద్రాద్రి కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్ ను గురువారం ప్రారంభించి రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారు. ప్రారంభోత్సవ అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టు పూర్తి సహకరిస్తున్నట్లు తెలిపారు. ఇది తమ ప్రభుత్వ విశ్వసనీయతకు గుర్తింపుగా ఆయన పేర్కొన్నారు ప్రాజెక్టుల మీద సమగ్రంగా చర్చించామని వివరించారు. నల్గొండ జిల్లాలో చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల డిజైన్

6లో

## రుణమాఫీ చేసేశాం, హరీష్ రాజీనామా చెయ్యి

**- రైతు రుణమాఫీ మూడో విడతకు నిధులు విడుదల**
**- వైరాలో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**
**- హరీష్ రావు రాజీనామా చేయాలంటూ డిమాండ్**

**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రుణమాఫీని రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేసింది. ఇప్పటికే రెండు దఫాల్లో లక్షన్నర వరకు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ ఆగస్టు 15వ తేదీన ఖమ్మం జిల్లా వైరా వేదికగా మూడో దఫాలో రెండు లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీకి నిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15లోపు రెండు లక్షల మేర ఉన్న రుణాలన్నింటిని మాఫీ చేస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాట మేరకు రుణాలు మాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే తాను మాట

6లో



## ఇంత దిక్కుమాలిన సీఎం ఎవరూ లేరు

**- రేవంత్‌కు హరీశ్ రావు కౌంటర్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రైతుల రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగుతున్నాయి. తాము రుణమాఫీ గడువులోగా పూర్తి చేసినందున అన్న మాట ప్రకారం హరీశ్ రావు రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి గురువారం వైరా సభలో అన్నారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు."రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు ప్రవర్తించలేడు అనే విషయాన్ని ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గాని, తెలంగాణ చరిత్రలో గాని ఇంతగా దిగజారిన దిక్కుమాలిన ముఖ్యమంత్రి ఇంకెవరూ లేరు. అబద్ధం కూడా సిగ్గుపడి మూసిలో దుంకి ఆత్మహత్య చేసుకునేలా ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవర్తన. దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడక పోగా, నిస్సిగ్గుగా బిఆర్ఎస్ మీద నామీద అవాకులు చెవాకులు పేలాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్ 9 నాటికి 40వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ ఏకకాలంలో చేస్తానన్నది రేవంత్ రెడ్డే. అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపిండు. ఆగస్టు 15తేదీ వరకు 31వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికలలో ఊదరగొట్టిండు. అంటే 9వేల కోట్లు కోత పెట్టిండు. అయినా ఎవరూ నమ్మడం లేదని ప్రతి ఊరి దేవుడి మీద ప్రమాణాలు చేసిండు. సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు

6లో



## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**- నగరం అతలాకుతలం**
**- ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో అతి భారీ వర్షం కురిసింది. సాయంత్రం వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మేఘావృతమై కుండపోతగా వర్షం కుమ్మరించింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. మేఘం విరిగిపడిందా అన్నట్టుగా వాన కురువడటంతో నగరంలోని రహదారులన్ని ఒక్కసారిగా జలమయం అయ్యాయి. ఉరుములు మెరుపులతో పాటు భారీ ఈదురు గాలులతో వరుణుడు ఉగ్రరూపం ప్రదర్శించాడు. భారీ వర్షం కారణంగా నగరంలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ ఆగిపోయింది. రోడ్లపై ఉన్న వాహనదారులు రోడ్లపైనే వర్షంలో తడిసి ముద్దయిపోయారు. చాలా సేపటి నుంచి కురుస్తున్న వర్షంతో లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, పంజాగుట్ట, అమీర్ పేట, ఖైరతాబాద్, సనత్ నగర్, బోరబండ, శేరిలింగంపల్లి, మియాపూర్,

6లో

## స్కిల్ యూనివర్సిటీ చైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా



**- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా గారు నియమితులు అయ్యారు. ప్రముఖ విద్యా వేత్త శ్రీనివాస సి.రాజు ఈ యూనివర్సిటీకి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా, కో-చైర్మన్ హోదాలో నియమితులు అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆనంద్ మహీంద్రా అటోమొబైల్, ఏయిరోస్పేస్,

6లో

# త్వరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నిక

## - బీఆర్ఎస్ గెలుపు పక్కా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తొందర్లోనే స్టేషన్ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఉపఎన్నిక వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్ నుంచి రాజయ్య గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. హైకోర్టులో తీర్పు సానుకూలంగా వస్తుందని ఆశిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మిగతా వాళ్లపై నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. తెలంగాణ భవన్‌లో గురువారం జరిగిన చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. కొంతమంది వ్యక్తులు బీఆర్ఎస్కండువాను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ స్పీకర్ రాజకీయ పక్షపాతం చూపిస్తూ ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం దేశంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం కష్టంగా ఉందన్నారు కేటీఆర్. 14 సీట్ల స్వల్ప తేడాతో అధికారం కోల్పోయామని చెప్పారు. అందులో సగం గెలిచిన కథ వేరేలా ఉండేదన్నారు. పార్లమెంటు ఎన్నికలు రెండు కూటముల మధ్య నడిచిందని చెప్పారు. గత ఎన్నికల ఓటమితో భయపడాల్సిన, బాధ పడాల్సిన అవసరం లేదన్నారు కేటీఆర్. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్‌అబద్ధాల హామీలకు మోసపోయారని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌ఉన్నప్పుడు కరెంటు పోతే వార్త.. రేవంత్‌రెడ్డి వచ్చాక కరెంటు ఉంటే వార్త అని ఎద్దేవా చేశారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకుంటున్నారని విమర్శించారు. మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఉద్యోగం వచ్చిందంటే కేవలం రాహుల్గాంధీకి ప్రతిపక్షనేత, రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి ఉద్యోగం మాత్రమే వచ్చిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండు లక్షల ఉద్యోగాల మాట బోగస్‌అని యువతకు అర్థమైందన్నారు. మైసూర్బజ్జీలో మైసూర్‌ఎంత వాస్తవమో.. జాబ్క్యాలెండర్లో జాబ్‌లు అంతే అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇక, త్వరలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్వార్టీ కార్యక్రమాలకు వస్తారని కేటీఆర్చెప్పారు. కొద్ది రోజుల్లో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. కేసీఆర్పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లి రిబ్బన్కట్చేశారని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పినట్లు రూ.75 కోట్లతో 1.25 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే మాట వాస్తవం అయితే ఇక నుంచి అన్ని ప్రాజెక్టులకు అలాగే చేయాలని సూచించారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు.



# గవర్నర్ ఎట్ హోమ్ లో రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంప్రదాయం ప్రకారం రాజ్ భవన్ లో జరిగిన ఎట్ హెూమ్ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. గవర్నర్ దంపతులతో కలిసి సీఎం గారు అతిథులను మర్యాదపూర్వకంగా పలకరించారు.ఎట్ హెూమ్ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, పలువురు మంత్రివర్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, త్రివిధ దళాలకు చెందిన అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏపీలో గవర్నర్ తేనేటి విందు

## - హాజరైన సీఎం చంద్రబాబు, పవన్ - గైర్హాజరైన జగన్





అమరావతి (ప్రశ్న న్యూస్) 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ రాజ్‌భవన్‌లో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఎట్ హెూం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తేనీటి విందు కార్యక్రమంలో సతీసమేతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు హాజరయ్యారు. ఈ తేనేటి విందు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మంత్రులను గవర్నర్ కు పరిచయం చేశారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడోసారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గతేడాది ఫిబ్రవరిలో రాష్ట్ర గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.

### - రాజ్ భవన్ ఎట్ హెూం అంటే

ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, ఇతర రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు రాష్ట్ర గవర్నర్ ఇచ్చే విందు కార్యక్రమాన్ని రాజ్‌భవన్ 'ఎట్ హెూమ్' అంటారు. అందరూ ఒకేసారి ఈ కార్యక్రమానికి హాజరవుతారు. అయితే రాజ్ భవన్ లో జాతీయ గీతాలాపనతో ఎట్ హెూం కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఏపీ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ను ఆత్మీయంగా పలకరించారు. అలాగే, రాజ్ భవన్ లోని ఎట్ హెూం కార్యక్రమంలో ఏపీ మంత్రి నారా లోకేష్, వైఎస్ షర్మిళ పరస్పరం అభివాదం చేసుకున్నారు.

### - సెంట్రాఫ్ ఎట్రాక్షన్ గా నారా లోకేష్

రాజ్ భవన్ లో జరిగిన ఎట్ హెూం కార్యక్రమానికి సీఎం చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో కలిసి హాజరయ్యారు. గవర్నర్, చీఫ్ జస్టిస్, సీఎస్ దంపతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ ఈ ప్రోగ్రాంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన్ను కలిసేందుకు, ఫొటోలు దిగేందుకు నేతలు, అధికారులు పోటీ పడ్డారు. అలాగే వైఎస్ షర్మిల కనిపించగానే లోకేష్ ఆమెను పలకరించారు. ఆమె కూడా కాసేపు మంత్రి లోకేష్ తో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ తన సతీమణి విదేశాల్లో ఉండటంతో ఒంటరిగానే కార్యక్రమానికి హాజరయ్యారు.

### - జగన్ గైర్హాజరు

గతం ఐదేళ్లు సీఎంగా ఉండగా ప్రతీ ఏటా గవర్నర్ ఎట్ హెూం కార్యక్రమాలకు హాజరైన వైఎస్ జగన్ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎట్ హెూం కార్యక్రమానికి మాత్రం హాజరు కాలేదు. తన సోదరి వైఎస్ షర్మిల కూడా హాజరై సీఎం, మంత్రులతో కలివిడిగా కనిపించిన ఈ కార్యక్రమంలో జగన్ లేకపోవడంతో అంతా తన గురించే చర్చించుకుంటున్నారు. అటు జగన్ గైర్హాజరుపై వైసీపీ నుంచి కూడా ఎలాంటి స్పందన రాలేదు. ఈ కార్యక్రమానికి వైసీపీ అధినేత జగన్ మినహా మిగిలిన ముఖ్యనేతలంతా హాజరయ్యారు. పీసీసీ ఛీఫ్ షర్మిల ఈ కార్యక్రమానికి రావటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే షర్మిల , మంత్రి లోకేష్ లు ఇద్దరూ కాసేపు ముచ్చటించుకోవటం పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ టాపిక్ అయింది. ఈ ఇద్దరు నేతలు దాదాపు మూడు నిమిషాల పాటు చర్చించుకోవటం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.

# శభాష్ గాక్షిత్ గంగపుత్ర : రాజేష్ ఖన్నా

## వ్యాస పోటీలో ప్రథమ స్థానం పొందిన గాక్షిత్

## జేఎస్ఎం పాఠశాల విద్యార్థి ప్రత్యేక ప్రతిభ



హన్మకొండ ( ప్రశ్న న్యూస్ ) హన్మకొండలోని హంటర్ రోడ్ లో గల జేఎస్ఎం పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జలియన్ వాలా భాగ్ అనే అంశంపై స్కూల్ యాజమాన్యం ఉపన్యాస పోటీ నిర్వహించింది. ఇందులో భాగంగా ప్రథమ బహుమతి పొందిన బయ్య గాక్షిత్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ రాజేష్ ఖన్నా వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పాలక మండలి తరుపున అభినందనలు తెలియజేసి చిన్నారిని ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో బయ్య గాక్షిత్ గంగపుత్ర చదువులో , ఆటలో మరింత ప్రతిభ ప్రదర్శించి బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు సమకాలీన అంశాల్లో , చరిత్రలో ప్రత్యేక ప్రతిభ చాటాలన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



వాజేడు (ప్రశ్న న్యూస్) వాజేడు మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ జాతీయ జెండాను ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడం కోసం స్వతంత్ర సమరయోధులు అపారమైన ధైర్య సాహసాలు, త్యాగాల వలన మహాత్మా గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ ఇలాఎందరో మహానుభావులు బ్రిటిషన్లతో అలుపెరుగని పోరాటం చేసి 200 సంవత్సరాల బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొంది ఎన్నో ఏళ్ళ పోరాటం తర్వాత 1947 ఆగస్టు 15న మన భారతదేశానికి స్వాతంత్రం సంపాదించుకున్నామని తెలియజేశారు. అనంతరం మూడో విడత రైతు రుణమాఫీ ప్రక్రియలో భాగంగా రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ములుగు జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షులు మల్లె దుర్గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ కే ఖాజావలి రాణి మేకల రాంబాబు పాయం లక్ష్మణరావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగినది

# ఆక్రమణలపై హైడ్రా కొరడా

## - భారీ కట్టడాల కూల్చివేత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జీహెచ్ఎంసీ పరిధిలోని లేక్ బఫర్ జోన్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను కాపాడే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారు. ఇది నగరంలోని బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించింది. నగరంలో ఆక్రమణలపై ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. దశలవారీగా హైడ్రా పని చేస్తుంది. మొదటి దశలో ఆక్రమణలను అరికట్టడం రెండో దశలో అక్రమ నిర్మాణాలు, అనుమతుల నిరాకరణపై చర్యలు తీసుకుంటారు. మూడో దశలో చెరువుల్లో పూడిక తీసి వర్షపు నీటిని మళ్లించనున్నారు. గ్రేటర్ పరిధిలో వరుస దాడులతో అక్రమ నిర్మాణాలు, కబ్జాలను పెద్దమొత్తంలో తొలగిస్తున్నారు.

### - బాచుపల్లిలో కూల్చివేతలు

బాచుపల్లి ఎర్రకుంట ప్రాంతంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలు నేలమట్టం అవుతున్నాయి. ఉదయం నుంచి కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, నగరంలో ఆక్రమణలకు సంబంధించి ప్రజల నుంచి హైడ్రాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో నగర శివారులో చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు దృష్టి సారించారు.గత వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, దేవేందర్‌నగర్‌లో హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను కూల్చివేసిన విషయం తెలిసిందే. 329, 342 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూముల్లో సుమారు 51 అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వ భూమి, చెరువు ఆక్రమణలో నిర్మాణం చేపడితే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.



### - చాలా చెరువులు మాయం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 400లకు పైగా చెరువులు, కుంటలు ఉన్నాయని ఏవి రంగనాథ్ తెలిపారు. ఎన్ఆర్ఎస్‌సి నివేదిక ప్రకారం గత 44 ఏళ్లలో నగరంలో అనేక చెరువులు కనుమరుగయ్యాయి. అనేక చెరువులు ఆక్రమణలకు గురై నిర్మాణాలు చేపట్టారు. అలాంటి అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగిస్తారు. బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలను తొలగించకుంటే హైదరాబాద్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. త్వరలో ప్రభుత్వం హైడ్రామాకు పెద్దఎత్తున సిబ్బందిని నియమించనుందని తెలిపారు. హైడ్రాలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. హైడ్రా పరిధి 2,500 చదరపు కిలోమీటర్లు అని ఆయన చెప్పారు. అవకాశవాదంతో గొలుసుకట్టు చెరువులన్నీ ఆక్రమణలకు గురయ్యాయన్నారు. చెరువులకు నీటిని మళ్లించే కాల్వలు కూడా పూడుకుపోయాయి. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ప్రజలను కోరారు. రాజకీయ ఆరోపణలపై స్పందించబోనని ఏవీ రంగనాథ్ అన్నారు. బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణం చేపట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి తీసుకొస్తామని ఆయన అన్నారు.

# చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ లో వేడుకలో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పాల్గొన్నారు. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, మెగాస్టార్ చిరంజీవితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి, కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగర ఇమేజ్ పెంచేందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని రంగనాథ్ ను చిరంజీవి ఆకాంక్షించారు.

# ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్న ఎఫ్.బి.ఓ పిచ్చయ్య

భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) ఫారెస్ట్ చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పిచ్చయ్యకు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారి డీఎఫ్ఓ కిస్టాగౌడ్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఈయనకు గతంలో చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, హయాంలో రెండు సీఎంమెడల్స్, కలెక్టర్ అవార్డు ఒకటి, డీఎఫ్ఓ అవార్డులు ఐదు అందుకున్నారు. ఈ అవార్డులు అందుకోవడం పట్ల సహచర ఉద్యోగులు ఉన్నతాధికారులు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పిచ్చయ్యకు శుభాకాంక్షలు తెలిపారు



# నేరనియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

## - ఏసిపి జీ రమేష్




సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) నేర నియంత్రణ, నేరపరిశోధనలో సీసీ కెమెరాలు కీలకంగా మారాయని తిరుమలగిరి జోన్ ఏసిపి జీ రమేష్, ఇన్ స్పెక్టర్ జీ నాగరాజు తెలిపారు. తిరుమల గిరి పీఎస్ పరిధిలోని ఎల్బీ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏసిపి రమేష్, ఎస్ హెచ్ ఓ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై గురువారం వాటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు చాలా బాగా ఉపయోగ పడుతున్నాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేసిన సంక్షేమ సంఘం ప్రతినిధులను, తిరుమల గిరి పీఎస్ పోలీస్ అధికారులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని అందరూ కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని చేయాలని అందుకు మా తరపు నుండి పూర్తి సహకారం ఉంటుందని హామీనిచ్చారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లకోసం సీఎం ను

# కలిసిన జర్నలిస్టు సంఘ నేతలు

### సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) జర్నలిస్టులందరికీ జిల్లాలో ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని జర్నలిస్ట్ సంఘ నాయకులు కోరారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెం వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టియుడబ్ల్యూజే ఐజేయు నేతలు, జిల్లాలోని జర్నలిస్టులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దశాబ్దాలుగా జర్నలిస్టు వృత్తిని కొనసాగిస్తూ కనీస సౌకర్యాల కోసం ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను ఆదరించాలని కోరారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలో దాదాపు పది ఎకరాలు జర్నలిస్టుల కోసం మంజూరై ఉన్నప్పటికీ పంపిణీలో జాప్యం చేస్తున్నారని వెంటనే జర్నలిస్టులకు అందజేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో టియుడబ్ల్యూజే ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరు రామారావు, భద్రాద్రి జిల్లా ఐజేయు అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ సత్యానంద్, వెలుగు రాజేందర్, వట్టికొండ రవి, భాస్కర్, శంకర్, నరసింహారావు, పొట్టబత్తిని రాము, నవీన్, కృష్ణ గోవింద్, వాహబ్, సతీష్, జమీల్, మధు, సురేష్, గణేష్ తదితరులున్నారు



## ఎలక్ట్రిషన్ అందరూ ఐక్యతతో ఉండాలి

**- రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య**

**త్వరలో నూతన కమిటీలను ప్రకటిస్తాం**

**ప్రభుత్వము ఎలక్ట్రిషన్ కార్మికులను ఆదుకోవాలి**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న వివిధ ఏరియా కమిటీ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.అలాగే ఏకాభిప్రాయంతో అధికార పూర్వకంగా గ్రేటర్ హైదరాబాద్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జెడల అంజయ్య మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల క్షమాభివృద్ధే లక్ష్యంగా అందరు కలిసి పనిచేయాలని అన్నారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షులు సామల శ్రీకాంత్ రెడ్డి కూడ రంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రతి మండలంలో నూతన కమిటీలు ఏర్పాట్లు అలాగే ఉన్న కమిటీలను బలోపేతం చేస్తు మన ఎలక్ట్రికల్ కార్మికుల కోసం కృషి చేస్తానని అన్నారు. రామంతపూర్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ బాల్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమక్షంలో జిల్లా అధ్యక్షులు సమక్షంలో గ్రేటర్ కార్యవర్గ సభ్యులను అతి త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి బాలాపూర్ అధ్యక్షులు నిరంజన్, జీడిమెట్ల అధ్యక్షులు లాలు బాబు, జవహర్ నగర్ ఆదినారాయణ, సికింద్రాబాద్ శ్రీకాంత్, నాచారం దామోదర్, నాగోల్ నర్సిరెడ్డి, ఉప్పల్ రాజు, శేరిలింగంపల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఓజిలి లో ఘనంగా

# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండా ఎగురవేసిన అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు







ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి లో 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓజిలి మండలంలోని పోలీస్ స్టేషన్లో, విద్యాశాఖ కార్యాలయంలో, రెవెన్యూ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, వెలుగు కార్యాలయంలో, ఇంకా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో , స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నాయుడుపేట సీఐ సంగమేశ్వర రావు, ఓజిలి ఎస్ఐ రవిబాబు, విద్యాశాఖ అధికారిని శైలజా , చంద్రశేఖర్ , ఎంపీడీవో రజనీకాంత్ , ఎమ్మార్వో పద్మావతి , ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, వెలుగు ఏపీఎం నిర్మల, ఉపసర్పంచ్ ముమ్మడి .సుబ్బారావు యాదవ్, ఈవోపీఆర్డి మోహన్,ఇంకా పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు ,సర్పంచులు, తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు.ఓజిలి మండలం ప్రజలకు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు.స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను మరవద్దు

**- రాష్ట్ర అధ్యక్షులు అంజన్న**

**ఐక్యతతో ఉంటే అన్ని సాధిస్తాం**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు అంజన్న ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామంతపూర్ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు కలిసికట్టుగా ఉండి తెలంగాణలో కనీవిని ఎరుగని రీతిలో పేరు బలోపేతం చేసుకోబోతుందని ఎలక్ట్రిషన్లు ఆపదలో ఉన్న రామంతపూర్ ఎలక్ట్రికల్ యూనియన్ ముందుంటుందని ఎన్నో సందర్భాల్లో చూడడం జరిగిందని అన్నారు. ఈ యూనియన్ ఇలానే అన్ని యూనియన్లు బలోపేతం చేయించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు యూనియన్ సభ్యత్వం లేబర్ కార్డు తీసుకోవాలని యూనియన్ కి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ ఎలక్ట్రికల్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ బాల్ రెడ్డి మాట్లాడుతూ నాకు సహకారం అందిస్తున్న సభ్యులందరికీ నేను ఎల్లకాలం రుణపడి ఉంటానని,ప్రతి ఒక్కరికి కోసం అన్ని వేళలను సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షులు గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ సింగ్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, కృష్ణ, కార్యదర్శి దేవేందర్, వెంకటేశ్వర్లు, స్వామి, మాలాద్రి, అశోక్, రమేష్, కరీం భాయ్, అన్వర్, పాషా, నాచారం అధ్యక్షులు దామోదర్, లారెన్స్, రవీందర్ రెడ్డి, రాజు, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలి





అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) అత్యంత భయంకర అంటువ్యాధైన క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించి క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని రాష్ట్ర క్షయ నియంత్రణాధికారి, రాష్ట్ర క్షయ శిక్షణాకేంద్రం డైరెక్టర్ డాక్టర్. ఏ రాజేశం పిలుపు నిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణాకేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతు క్షేత్ర స్థాయిలో క్షయవ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తు ఈ వ్యాధి వల్ల సంభవించే అనర్థాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే క్షయ అనుమానితులను గుర్తిస్తు వారికి అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను చేసి అవసరమైన మేరకు చికిత్సలు అందచేయాలని కోరారు. అలాగే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే సమయంలో ల్యాబ్ సిబ్బంది సరైన జాగ్రత్తలు పాటిస్తు నాణ్యతకు పెద్ద పీట వేయాలని సూచించారు. ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతు క్షయ నిర్మూలనలో లాబ్ సిబ్బంది సేవలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకై సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరు మరింత ఉత్సాహంగా అడుగులు వేస్తు క్షయరహిత సమాజానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, రవికుమార్ సంతోజు, ప్రవీన్, లక్ష్మీనారాయణ, ఫారుక్, ప్రకాశ్ రెడ్డి, లతీఫ్, రమేష్, సుగుణాకర్, బాలకుమార్, నవనీత్, అన్నపూర్ణ, మహబుబ్అలీ, ఖాధర్, యాసీన్, హరిక, రాధిక యస్.సుధాకర్, ఏ.సుధాకర్, రవి, ప్రదీప్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



బంజారాహిల్స్ (ప్రశ్న న్యూస్) తెలంగాణా విజిలెన్స్,ఎన్ఫోర్స్ మెంట్ శాఖ కార్యాలయంలో 78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అవినీతి



నిరోదక శాఖ డీజీ సీవి ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగ భాద్యతల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన అధికారులకు అవార్డులు అందచేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ ఎస్.సుమలత, డిఐజీ అన్నపూర్ణ, ఎస్పీ. సృతకీర్తీ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## ది కింగ్స్ స్కూల్ ఘనంగా

## స్వతంత్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)నగరంలోని జేఎన్ టీయూ హైదర్ నగర్ కాలనీలోని ది కింగ్స్ స్కూల్ లో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. స్వతంత్ర దినోత్సవం గురించి ప్రధానోపాధ్యులు,



ఉపాధ్యాయునీయులు మాట్లాడారు. స్వతంత్ర సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కూడా 15 ఆగష్టు గురించి ఉపాన్యాసాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు, వివిధ సతంత్ర్య సమరయోధుల వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎల్.కేజీ. యూకేజీతో పాటు వివిధ తరగతుల విద్యార్థులు వేషధారణలు వేశారు. బుజ్జి భరతమాత, బుజ్జి అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ రాణీ రుద్రమాదేవి వేషధారణలు అందంగా కనిపించాయి. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు స్వీట్స్ ప్యాకెట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, శుక్రవారం 16, ఆగస్టు2024

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఐ సత్యనారాయణ



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ లోగల టాస్క్ ఫోర్స్ జిల్లా కార్యాలయంలో టాస్క్ ఫోర్స్ సీఐ బెల్లం సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ బెల్లం సత్యనారాయణ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జలకం ప్రవీణ్, రామారావు, కానిస్టేబుల్ లు విజయ్, రవి, భాస్కర్, హోంగార్డు లు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యురాలు దుర్గారాణికి ఘన సన్మానం





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్ పరిధిలోని అంబర్ పేట నియోజకవర్గం పటేల్ నగర్ ప్రాంతంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హాల్ లో వేడుకలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న సమాజ సేవకులను ఘనంగా సత్కరించారు. ప్రపంచంలోనే ఆయుర్వేదం అంటే భారతదేశం మాత్రమే అనేలా దేశానికి విశిష్ట పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన ప్రఖ్యాత పురాతన ప్రసిద్ధ వైద్య చికిత్స విధానం ఆయుర్వేదం అని , అలాంటి సనాతన వైద్య విధానాన్ని పటేల్ నగర్ కేంద్రంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందిస్తున్న వైద్య ఆయుర్ మాత దుర్గరాణిని ఘనంగా సన్మానించారు. ఆయుర్వేద వైద్య చికిత్సలతో స్థానికులకు అనేక రోగాలను నయం చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నటువంటి వైద్య తొవిటి దుర్గారాణిని ఘనంగా సత్కరించారు. గత 20 సంవత్సరాలుగా స్థానిక సామాజిక కార్యకర్తగా, మహిళా మండలి సభ్యురాలిగా, ఆయుర్వేద వైద్యురాలిగా విశేష సేవలు అందిస్తున్న దుర్గారాణి, స్థానిక కార్పొరేటర్, మహిళా మండలి అధ్యక్షులు లత చేతుల మీదుగా సత్కరించారు. ఆయుర్వేద వైద్య సేవలు అందించడంలో విశేష ప్రతిభను కనబరచి పైల్స్ లాంటి రోగాలను కూడా నయం చేయడం గొప్ప మైలురాయి అని స్థానికులు అన్నారు. ఆయుర్వేదం భారతదేశం అమూల్య సంపదని, దానిని మనమంతా క్రమ పద్ధతిలో, సన్మార్గంలో వినియోగించుకుంటే ఆయురారోగ్యాలతో నాణ్యమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య దుర్గరాణి అన్నారు. ప్రజలంతా ఆయుర్వేదాన్ని ఆదరించి తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

## కాప్రా సైనిక్ పురిలోసందడి చేసిన ప్రముఖ హీరో సుధీర్ బాబు



కాప్రా (ప్రశ్న న్యూస్)ఒక సెలూన్ ఓపెనింగ్ కార్యక్రమానికి వచ్చిన హీరో సుధీర్ బాబు గురువారం సైనిక్ పురిలో సందడి చేశారు. కాప్రాసైనిక్ పురిలో ఏర్పాటుచేసిన కె క్యూ సెలూన్ ను ఆయన




ప్రారంభించారు. దేశంలోనే కంప్లీట్ ఫ్యామిలీ లగ్జరీ సెలూన్ గా పేరుగాంచిన కె క్యూ సెలూన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని సుధీర్ బాబు అన్నారు. నిర్వాహకులు మునీర్ ఎస్.కె ప్రియా ఎస్. కె లను అభినందించారు. వారు భవిష్యత్తులో నగరంలో మరిన్ని బ్రాంచులు ఏర్పాటు చేయాలని ఆయన ఆకాంక్షించారు. నేటి యువతీయువకులు అందానికి చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన పరిజ్ఞానంతో స్కిన్, హెయిర్, మేకప్, నెయిల్స్ అలంకరించి అందంగా తీర్చిదిద్దడంలో కె క్యూ సెలూన్ కు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు.

సెలూన్ తో పాటుగా బ్రైడల్ స్టూడియో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. అనంతరం నిర్వాహకులు మునీర్ ఎస్.కె, ప్రియా ఎస్.కె మాట్లాడుతూ స్కిన్ హెయిర్ మేకప్ నెయిల్స్ అలంకరణతో పాటుగా నగరంలో ఎక్కడ అందుబాటులో లేని కొరియన్ ట్రీట్మెంట్, హైడ్రా ఫెషియల్స్ చేయడం మా ప్రత్యేకత అన్నారు. అలాగే అందరికీ అందుబాటులో ఉండే బడ్జెట్లో పెళ్లికూతుళ్లను అందంగా అలంకరించడంలో కూడా కె క్యూ సెలూన్ ది ప్రత్యేక స్థానం అన్నారు. మాది వ్యాపార దృక్పథం కాదని, అందంగా తీర్చిదిద్దడంలో అందుబాటులో ఉన్న అధునాతనమైన పద్ధతులను అందరికీ అందించాలన్నది కె క్యూ ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు.

# వాసవి క్లబ్ కపుల్స్ నకిరేకల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నకిరేకల్ (ప్రశ్న న్యూస్)వాసవి క్లబ్ కపుల్స్ నకిరేకల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శ్రీ బాలాజీ ఐరన్ షాప్ ముందు నిర్వహించుకొని క్లబ్ అధ్యక్షులు - గుండా నరేందర్ కరుణ దంపతులచే పతాకావిష్కరణ చేసుకొని మహాత్ములకు నివాళులర్పించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి- వీరవెల్లి రఘునాథ్, కోశాధికారి- బచ్చు శ్రీనివాస్ శ్రీదేవి దంపతులు, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ - గుండా గోపి, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ - విఎన్ డైమండ్ స్టార్ కెసిజిఎఫ్ గజ్జల రామకృష్ణ, రీజియన్ చైర్మన్ - దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ - పాలవరపు వెంకట శ్రీనివాస్, సభ్యులు- పబ్బతి శివ స్వాతి, మీలా సత్యనారాయణ, గుండా శ్రీకాంత్, పారేపల్లి రవి, గర్రె మురళి, బెల్దే శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు, కూరెళ్ళ శ్రీనివాస్, ఉప్పల శివకృష్ణ, వజ్రపు సంతోష్ కుమార్, గుడిపాటి రవి ఉప్పల రమేష్, బ్రహ్మదేవర రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**-ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించిన ఐజెయు కౌన్సిల్ మెంబర్ ఎండి సలీమ్ పాషా**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** దేశ స్వాతంత్ర్యము కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా పేర్కొన్నారు. శంకర్ పల్లి లోని సఫా ధ స్కూల్ లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నేడు ప్రతిచోట మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుందని అన్నారు. ఎందరో త్యాగాధనుల కృషి ఫలితం నేడు మన స్వేచ్ఛ వాయువులకు కారణం అన్నారు. ఇప్పటికే మన దేశ సరిహద్దుల వద్ద సైనికులు అనునిత్యం పహారా కాస్తూ మన భద్రతకు కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు మన స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరు కూడా పుట్టుకతోనే గొప్ప వారు కాలేరని పట్టుదల, కృషితో ముందుకెళ్లాలని, ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని రంగాల్లో రాణించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తౌఫిక్, హెడ్ మాస్టర్, మౌలానా అజీమ్ మొహమ్మద్ అన్వర్ మొహమ్మద్ అబ్దుల్ రజాక్ ఉపాధ్యాయులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా పరిపాలన అధికారి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉజ్వల భవిష్యత్ కై జాతీయ పతాకావిష్కరణ చేసిన కోయ శ్రీహర్ష






మంథని ( ప్రశ్న న్యూస్) బ్రిటిష్ వారి దాస్య సుంకలాల విముక్తి కోసం ఎంతో మంది అమరవీరుల త్యాగదనుల ఫలితంగా ఏర్పడిన స్వాతంత్రం కోసం నడుం బిగించి పోరాడిన మహనీయుల ఆత్మ బలిదానాలతో భారతదేశానికి స్వాతంత్రం లభించింది. ఈ దేశానికి స్వాతంత్రం చిందించి 78 సంవత్సరాలు కావస్తున్నా సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాను అన్ని రంగాలలో పురోగతి సాధించాలని పెద్దపల్లి జిల్లాలోని ప్రజలందరికీ ప్రజా పరిపాలన ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి పేదవానికి అందే విధంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులకు సామాజిక సేవ స్వచ్ఛంద సంస్థలకు సేవా దృక్పథంతో ముందంజలో ఉండాలని అంకితభావంతో పనిచేసి జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌరుడు తనకున్న వనరులను ప్రభుత్వము ద్వారా సద్వినియోగం చేసుకొని సమాజ సేవకై పాటుపడాలని మీ వంతు తక్షణ కర్తవ్యం గా ఎల్లవేళలా జిల్లా అధికారులకు పరస్పర సహాయ సహకారాలు అందించి ప్రజల భాగస్వామ్యంతోనే జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని దానికి మీ వంతు సహాయ సహకారాలు ఎంతో అవసరమని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ చేసినారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ముందుకు నడవాలని భారతదేశ ఔన్నత్యానికి మీరు పాటు పడాలని మీరు చదువుకున్న విద్యాలయానికి మీ తల్లిదండ్రులకు మీ ఊరికి ఈ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచనలు చేసినారు.

# శేరిలింగంపల్లి లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగరవేసిన ప్రణయ్ ముదిరాజ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రణయ్ ముదిరాజ్ అన్నారు. లింగంపల్లి సాయి బృందావన్ కాలనీలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నేడు ప్రతి చోట మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుందని అన్నారు. ఎందరో త్యాగాధనుల కృషి ఫలితంగా నేడు మన స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని అన్నారు. ఇప్పటికే మన దేశ సరిహద్దుల వద్ద సైనికులు అనునిత్యం పహారా కాస్తూ మన భద్రతకు కృషి చేస్తున్నారని, మన కాలనీ యూత్ అంతా కలిసి స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాఘవేందర్, ఉపాధ్యక్షుడు రవికుమార్, జాయింట్ సెక్రటరీ నిరంజనా చారి, కమిటీ సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్, చందేశ్వర్, నరహరి, నరసింహ్మా కాలనీవాసులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్) యూనియన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విలేఖరులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న యూనియన్ అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి శంకర్, యూనియన్ సలహాదారులు డప్పు రామస్వామిలు కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి గీతాలాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టులకు నిజమైన స్వాతంత్ర్యం అందలేదని, సమాజంలో ఫోర్త్ పిల్లర్గా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ, దేశానికి వారు చేసిన సేవలు, పోరాటాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బాలరాజ్, వెంకట్, నామా మోహన్, సాయిరాజ్, కుమార్ గౌడ్, సౌభాగ్యవతి, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ బాలికల కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని 78 వ స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలికలు మంథని జిల్లా పెద్దపల్లిలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తొడే%శీ%గుల శ్రీలత పాల్గొన్న మంథని మున్సిపల్ కౌన్సిలర్ హనుమంతరావు డిప్యూటీ వార్డెన్ విశ్వశాంతి కళాశాల అధ్యాపకులు రజిత, శైలజ, అరుణశ్రీ, సువర్ణ సుమన, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి స్వాతంత్రం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో 78 వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ వద్ద ఆయా పార్టీల నాయకులు జండాలు ఎగురవేసి కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కుల సంఘాలు, ఆటో యూనియన్లు, సొసైటీ, గ్రామపంచాయతీ, కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఎండిఓ కార్యాలయంలో బాలకృష్ణ, ఎమ్మార్వో కార్యాలయంలో ప్రవీణ్ కుమార్, ఐకెపి కార్యాలయంలో, ఉపాధి హామీ కార్యాలయంలో, ఆసుపత్రిలో సొసైటీ ముందు లిటిల్ హార్ట్ పాఠశాల, హంస వాహిని జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, డిప్యూటీ ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో బాలకృష్ణ, ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ మాట్లాడుతూ అసలైన స్వతంత్రం రైతులకు ఈ రోజే వచ్చింది ఎందుకంటే బ్రిటిష్ వారి సంకెళ్ళ లలో కొట్లాట చేస్తే స్వతంత్రం వచ్చింది ఇప్పుడు రైతు రుణం మాఫీ ఇస్తామని చెప్పిన మాట మీద ఉన్న రేవంత్ రెడ్డి ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చినారు రేవంత్ రెడ్డి ఆ మాట మీద నిలబడి ఇప్పుడు అర్హులైన రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులకు స్వతంత్రం ప్రసాదించిన తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన అన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన వన సంరక్షణ సమితి అధ్యక్షులు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్పల్లి మండల అటవి శాఖ అధ్యక్షులు సంబేటి సుమన్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సంబేటి సుమన్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగఫలం ఈ దేశ స్వాతంత్రం దేశ నడిఓడ్డున సమరయోధుల రక్తాన్ని చిందించి భారతీయులు స్వేచ్ఛ, స్వాతంత్రాలతో జీవించడానికి సమరయోధుల త్యాగం మరువరానిది అంటూ భారతదేశ పౌరులందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన సంరక్షణ సమితి ఉపాధ్యక్షులు మెగావత్ లక్ష్మణ్, కోశాధికారి జంగిటి సుధాకర్, సలహాదారులు ప్రవీణ్, రాయల్, తిరుపతి, సభ్యులు హరి, మోహిద్, తెడ్డు రవికుమార్, పీసు రాములు, గంగరాజు, గంగ సాయిలు, గన్నారపు గంగారెడ్డి, అన్నారం రోహిత్, లోలం మహేందర్, కుప్ప గంగాధర్, శనిగారం నరసయ్య, మాలవత్ రెడ్డి, కమ్మరి గంగాధర్, సంబేటి నడిపి నరసయ్య, కునారపురాజు, కర్క భోజ గంగన్న , అలకుంట మల్లేష్,ములుగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ ఆఫీసులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మంథని ( ప్రశ్నన్యూస్) మంథని మున్సిపల్ కార్యాలయంలోని 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ప్రతిఫలంగా మనం ఈరోజు స్వేచ్ఛాయుత వాతావరణం లో జీవితాలను గడుపుతున్నామని అటువంటి త్యాగమూర్తులను నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయాలతో ముందుకెళ్లాలని సూచించారు.

భారతదేశం సర్వ మతాలకు పుట్టినిల్లు అని కుల మతాలకతీతంగా తమంత ఒకటేనని చాటి చెప్పే విధంగా దేశ సర్వతో ముఖాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

# ఎందరో త్యాగధనుల పోరాటమే స్వాతంత్ర్యం

## - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి- మొండయ్య,దేవల్ల విజయ్ కుమార్, టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి మెంబర్ శశిభూషన్ కాచే,మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ, మాజీ ఎంపిపి కొండశంకర్, ఎఎంసి మాజి చైర్మన్ ఆకుల కిరణ్, ఆజింఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు వీకె రవి, గుండా విజయలక్ష్మీ- పాపారావు, నక్కనాగేంద్ర, కుర్ర లింగయ్య, కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షులు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, ఆకుల శ్రీనివాస్, పర్శవేన మోహన్, డిగంబర్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంతో మంది త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

## - పంచాయతీ కార్యదర్శి ఆదాం

## - కోయచలక పంచాయతీలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం అర్బన్ (ప్రశ్న న్యూస్) ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని రేగులచిలక పంచాయతీ కార్యదర్శి ఆదాం అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెం మండల పరిధి కోయచలక గ్రామం పంచాయతీ ఆవరణలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆదాం జెండా ఆవిష్కరణకు పండుగకు వచ్చిన గ్రామస్తులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామారావు, ఉప సర్పంచ్ నున్న వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు - గ్రామపెద్దలు ఎండపల్లి సత్యం, నున్నా శ్రీనివాసరావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, బూశయ్య, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వెటర్నరీ డాక్టర్, హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

# ఎందరో త్యాగధనుల పోరాటమే స్వాతంత్ర్యం

## - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ( ప్రశ్న న్యూస్) ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి- మొండయ్య,దేవల్ల విజయ్ కుమార్, టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి మెంబర్ శశిభూషన్ కాచే,మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ, మాజీ ఎంపిపి కొండశంకర్, ఎఎంసి మాజి చైర్మన్ ఆకుల కిరణ్, ఆజింఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు వీకె రవి, గుండా విజయలక్ష్మీ- పాపారావు, నక్కనాగేంద్ర, కుర్ర లింగయ్య, కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షులు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, ఆకుల శ్రీనివాస్, పర్శవేన మోహన్, డిగంబర్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాంపేట్ రాయల్ మోడల్ స్కూల్లో.. ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాయల్ మోడల్ స్కూల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ దాసి ఝాన్సి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పలువురు చిన్నారులు మన దేశ స్వాతంత్ర్య



యోధుల వేషధారణలో చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆట పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొలను నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, బిజెపి జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, బిజెపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన తిలకించి, వారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పిల్లలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ఎప్పుడూ సస్యశ్యామలమైన దేశం అని అందుకే పరాయి దేశాల దాడులకు గురైందని, వ్యాపారం నిమిత్తం వచ్చిన బ్రిటిష్ వారు మన దేశాన్ని ఆక్రమించి వారి పరిపాలన సుమారు 200 సంవత్సరాలు కొనసాగించారని, బ్రిటిష్ వారి పాలనలోకి వెళ్లిన మన దేశం యొక్క స్వాతంత్ర్యం కోసం అనేకమంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలకు ప్రతిఫలమే ఇప్పుడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం అని, కాబట్టి నిరంతరం మనం మన దేశం పట్ల భక్తి శ్రద్ధలు కలిగి ఉండాలని సూచించారు. నిజాయితీ కలిగి దేశ సేవ చేయటం అలవర్చుకోవాలని, పెద్దవారు అయిన తర్వాత ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధంగా తయారు కావాలని, దేశం యొక్క సమైక్యత, సమగ్రత, భద్రత గురించి ఆలోచిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసి ఝాన్సీ రాణి, వైస్ ప్రిన్సిపాల్ పర్వీన్, మీడియా సెల్ పార్లమెంట్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, బిజెపి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, సచిన్, ప్రసాద్, జోసెఫ్, ఉమా మహేష్, బాలకృష్ణ, సురేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నిజాంపేట్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

# పి ఆర్ టీ యూ టీ ఎస్ మంథని మండలం నూతన కార్యవర్గం





మంథని ( ప్రశ్న న్యూస్) పి ఆర్ టీ యూ టీ ఎస్ మంథని మండల సర్వ సభ్య సమావేశం స్థానిక జడ్పీ హెచ్ ఎస్(బాలికలు ) మంథని పాఠశాల లో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించే విధంగా పిఆర్టియు సంఘం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దొంతుల కుమార్ ప్రధాన కార్యదర్శిగా :ఎర్రం రమేష్అసోసియేట్ ప్రెసిడెంట్ గా :ఉమా మహేష్ మహిళా వైస్ ప్రెసిడెంట్ గా :జి . రమాదేవి కార్యదర్శి గా :ఏ . శ్రీకాంత్ మహిళా సెక్రటరీ గా :ఎస్ . శ్రీలత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గతంలో మంథని మండలం లో ఉపాధ్యాయులకు సేవలు అందించి ఇటీవల జరిగిన బదిలీలలో వేరే మండలాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు మంథని మండల శాఖ పక్షాన సన్మానం చేయడం జరిగింది.

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

## కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంత్రి శ్రీధర్ బాబు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయజెండా.ఆవిష్కరించారు




మంథని ( ప్రశ్న న్యూస్) భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర ఎంతో విశిష్టమైనది. మన జాతిపిత మహాత్మా గాంధీ, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, బాలగంగాధర్ తిలక్, భగత్ సింగ్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి, గోపాల కృష్ణ గోఖలే, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. స్వాతంత్ర్య సాధన కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను ఈ సందర్భంగా స్మరించుకుందాం. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నాం.స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనుల అందరికీ ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను. కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లోసర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా మీ ముందు ఉంచుతున్నాను. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించింది. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలుచేస్తున్నాం.

# కైసర్నగర్ వాగ్దేవి స్కూల్లో.. ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## -అందరినీ ఆకట్టుకున్న చిన్నారుల ఆటపాటలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్నగర్లో గల వాగ్దేవి పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వాగ్దేవి పాఠశాల ఛైర్మన్ మద్దెల సాయిబాబా ముఖ్య అతిథిగా



హాజరై పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులు, అధ్యాపక సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. అంతకు ముందు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఛైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ, సుభాష్చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్సింగ్ వంటి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసి అమరులయ్యారని, వారి త్యాగాల ఫలితంగానే మన భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని గుర్తు చేశారు. కావున విద్యార్థులు కూడా ఇప్పటి నుండే మన భారతదేశం యొక్క గొప్పతనం, సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకుని దేశభక్తిని అలవర్చుకోవాలని, మంచిగా చదివి ప్రతీ ఒక్కరూ తమ తమ జీవితాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సాయిబాబా సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వాగ్దేవి పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, డైరెక్టర్ సత్యనారాయణ, అధ్యాపక సిబ్బందిని అభినందించారు. అంతకు ముందు విద్యార్థులచే చేయబడిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు బాలకృష్ణ, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంసీ 22వ డివిజన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 22వ డివిజన్లోని జగన్ స్టూడియో సర్కిల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎంసీ డిప్యూటీ మేయర్ ధన్రాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కోఆప్షన్ మెంబర్ అభిషేక్రెడ్డి పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల చిత్రపటాల వద్ద పుష్పాలు వేసి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం స్థానికులతో కలిసి జెండావిష్కరించి జాతీయ గీతాలాపన చేసి పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు పోరాటాలు చేసి తమ ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగాల ఫలితంగానే మన భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని స్మరించుకున్నారు. కులమత బేధాలు లేకుండా ప్రతీ ఒక్కరూ ఐక్యంగా కలిసి మెలిసి ఉండి మన దేశ సమైఖ్యతను చాటిచెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2, 22వ డివిజన్లలోని అసోసియేషన్ల సభ్యులు, సీనియర్ సిటిజన్స్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## గెలుపు పొందు వరకూ అలుపు లేదు మనకు

నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చేందుకు సూచనలు చేయాలని ప్రజలను కోరారు మోదీ. ఇప్పటికే వచ్చిన సూచనలు మన పౌరుల కలలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. కొంతమంది భారతదేశాన్ని నైపుణ్యాల రాజధానిగా మార్చాలని సూచించారని పేర్కొన్నారు. మరికొందరు భారతదేశం తయారీ కేంద్రాలు కావాలని అన్నారు. దేశం స్వావలంబన సాధించాలని, గ్రీన్‌ఫీల్డ్ నగరాలు నిర్మించాలి, భారతదేశం సొంతగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలి ఇలా చాలా సూచనలు ప్రజలు చేశారు. వీటి కోసం మరింత కష్టపడి పని చేస్తామన్నారు.

### ప్రతి రంగాన్ని పరుగులు పెట్టించడంపై మా ఫోకస్

దేశ ప్రజలు చాలా ఆకాంక్షలతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి రంగంలో పనిని వేగవంతం చేయడంపై దృష్టి పెట్టామన్నారు. మార్పు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలపై పని చేద్దామన్నారు. పౌరుల మౌలిక వసతులు పటిష్టం చేయాలని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో రోడ్లు, రైల్వేలు, హైవేలు, పాఠశాలలు,కళాశాలలు, ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, రెండు లక్షల పంచాయతీలకు ఆప్టికల్ ఫైబర్, నాలుగు కోట్ల పక్కా ఇళ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

### 1500 కంటే ఎక్కువ చట్టాలు రద్దు చేశాం

దేశ ప్రజల కోసం అవసరం లేని 1500కు పైగా చట్టాలు రద్దు చేశామని గుర్తు చేశారు. చిన్న చిన్న తప్పులకే జైల్లో పెట్టే చట్టాలు రద్దు అయ్యాయని వివరించారు. క్రిమినల్ లా మార్చామన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ మిషన్ దిశగా అడుగులు వేయడానికి సహాయం చేయమని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగమే మనతో ముడిపడి ఉన్న భవిష్యత్తు అని మోదీ అన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో చాలా మెరుగుపడ్డామన్నారు. వందలాది స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. భారతదేశాన్ని బలోపేతం చేయడంలో ఈ అంతరిక్ష రంగం ముఖ్యమైందిగా అభివర్ణించారు. నేడు ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లను ప్రయోగిస్తున్నారు. మన విధానం, ఉద్దేశాలు సరైనవి అయితే కచ్చితంగా మంచి ఫలితాలు లభిస్తాయని అన్నాకుయ

### జాతీయ ప్రయోజనాల కోసం సంస్కరణలు చేసాము

తమపై నమ్మకంతో బాధ్యతల అప్పగించినప్పుడు భారీ సంస్కరణలు చేపట్టాం. మేము కేవలం చప్పట్లు కొట్టడం కోసం కాకుండా మార్పు కోసం సంస్కరణలు ఎంచుకున్నాం. బలవంతంగా సంస్కరణలు అణలు చేయడం లేదు, కానీ బలోపేతం చేయడానికి అమలు చేస్తున్నాం. రాజకీయాల కోసం సంస్కరించడంలేదు. భారతదేశం గొప్పగా మారాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నాం.

## బీఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆగం చేసింది

కూడా తాము కట్టుబడి ఉన్నామని పేర్కొంది. గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ శిథిలావస్థలో ఉందన్నారు. ఆర్థిక అడ్డంకులను ఎదుర్కొంటున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పి వి నరసింహారావు దేశ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణను కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, పేదలకు రూ .10 లక్షల ఆరోగ్య శ్రీ హెల్త్ స్కీమ్, వంట గ్యాస్ సిలిండర్‌ను రూ .500 కు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరామ్మ హౌసింగ్ స్కీమ్, రైతు రుణ మాఫీ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. పంట భీమా పథకాన్ని అమలు చేయడానికి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతుల తరపున ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తుందని పేర్కొన్నారు.

## ఏపీలో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం

చంద్రబాబు సతీసమేతంగా వచ్చారు. క్యాంటీన్ ప్రారంభమైన తర్వాత అక్కడకు వచ్చిన వారందరికీ దంపతులు ఇద్దరూ వడ్డించారు. అనంతరం వారందరితో కలిసి అక్కడే భోజనం కూడా చేశారు.మిగత క్యాంటీన్లు నేడు ఉదయం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రారంభించనున్నారు. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్లు ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి వస్తాయి. 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు ఉండేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మూసివేసింది. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లు పునఃప్రారంభిస్తామని ఎన్నికల్లో ఎన్డీయే కూటమి హామీ ఇచ్చింది.

ఈ మేరకు వాటిని పునః ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. అన్నింటినీ ఒకేసారి సెప్టెంబర్‌లో పునః ప్రారంభిచాలని అనుకున్నారు. అయితే కొన్ని భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయినందుకు ఇప్పుడు వంద వరకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మిగతావి వచ్చే నెలలో ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చే వారి కోసం స్టేట్ బ్యాంక్ ఖాతాను ప్రభుత్వం ప్రారంభించింది. సాధారణ ప్రజలు, పారిశ్రామిక వేత్తలు, వృద్ధులు అన్న క్యాంటీన్ లకు విరాళాలు ఇస్తున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బుధవారం ఒక్కరోజే రూ.2 కోట్లకు పైగా విరాళం ప్రభుత్వానికి అందింది. వివిధ వర్గాల ప్రజలు, సంస్థలు విరాళాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో.. అన్న క్యాంటీన్ ల నిర్వహణ చూస్తన్న మునిసిపల్ శాఖ విరాళాలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన బ్యాంక్ ఖాతా వివరాలు ప్రకటించింది.

### టిఫిన్‌లో ఏం ఇస్తారు

టిఫిన్ టైంలో ఇడ్లీ చట్నీ లేదా ఏదైనా పొడి, సాంబార్ ఇస్తారు. ఇడ్లీ వద్దనుకుంటే సోమవారం, గురువారం పూరీ, కుర్మా, మంగళవారం, శుక్రవారం ఉప్మా, చట్నీ, బుధవారం, శనివారం పొంగల్, చట్నీ, మిక్చర్ వడ్డిస్తారు. టిఫిన్‌లో మూడు ఇడ్లీ లేదా పూరి, చట్నీ లేదా పొడి 15 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, మిక్చర్ 25 గ్రాములు ఇస్తారు.

### భోజనంలో ఎప్పుడు ఏం పెడతారు?

సోమవారం నుంచి శనివారం వరకు రోజూ మధ్యాహ్నం, రాత్రిపూట ఇక్కడ భోజనం పెడతారు. అన్నంతోపాటు కూర, పప్పు లేదా సాంబారు, పెరుగు, పచ్చడి ఉంటుంది. ఆదివారం మాత్రం క్యాంటీన్లకు సెలవు ఉంటుంది. భోజనం సమయంలో 400 గ్రాముల అన్నం, పప్పు 120 గ్రాములు, కూర 100 గ్రాములు, పచ్చడి 15 గ్రాములు, పెరుగు 75 గ్రాములు అందిస్తారు. ఉదయం 7.30 నిమిషాలకే క్యాంటీన్ తెరుస్తారు. పది గంటల వరకు టిఫిన్ అందిస్తారు. మళ్లీ మధ్యాహ్నం 12.30 నుంచి 3 వరకు భోజనం వడ్డిస్తారు. రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు భోజనం పెడతారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

కూకట్ పల్లి, లింగంపల్లి లాంటి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బోయిన్ పల్లి, సికింద్రాబాద్, అల్వాల్, పటాన్‌చెరు, ఆర్సీపురం, అమీన్‌పూర్, మాదాపూర్, హైటెక్‌సిటీలో వర్షం దంచి కొట్టింది. చాలా సేపటి నుంచి భారీగా వర్షం కురుస్తుండటంతో రోడ్లపై వరద నీరు ఉప్పొంగింది. హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డిలోనూ భారీ వర్షం కురిసింది.

ఇప్పటికే పలు లోతట్టు ప్రాంతాలు వరద నీటితో మునిగిపోయాయి. గుమ్మడిదలలో అత్యధికంగా 9.1 సెంటీ మీటర్ల వర్షాపాతం నమోదైందని అధికారులు చెప్తున్నారు.భారీ వర్షం కారణంగా జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని హెచ్చరించారు. రోడ్లపై ఉన్న వాళ్లు జాగ్రత్తగా ఇంటికి చేరుకోవాలని ఏ అవసరం వచ్చిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు.

మరోవైపు హైదరాబాద్‌కు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కన ఉన్న జిల్లాలకు కూడా ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలంతా ఈ కుండపోత వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ భారీ వర్షం మరో గంట నుంచి రెండు గంటల పాటు కొనసాగుతుందని ఐఎండీ తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు.

అత్యవసరమైతే 040-21111111/9000113667 నెంబర్‌కి ఫోన్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సెలవు కావటంతో నగరవాసులు చాలా మంది కుటుంబంతో కలిసి సరదాగా పార్కులు, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలకు వెళ్లి కాలక్షేపం చేస్తున్న సమయంలో వర్షం లంకించుకోవటంతో జనాలు ఆగమయ్యారు. వర్షంలో ఎక్కడికి వెళ్లలేక నిండా తడిసిపోయారు.

## ఐదేళ్లలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి తెస్తాం

లేని పరిస్థితిలో పాలన ప్రారంభించామని గుర్తు చేశారు చంద్రబాబు. అలాంటి క్లిష్ట పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించామని.. తమకున్న అనుభవం, ప్రజల సహకారంతో కొద్ది కాలంలోనే నిలదొక్కుకోగలిగామన్నారు. 2014-2019 మధ్య 120కి పైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించామన్నారు చంద్రబాబు.రాజధాని లేని రాష్ట్రంగా ప్రస్థానం ప్రారంభించినా 2014-19 మధ్య కాలంలో టాప్-3 రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచామన్నారు చంద్రబాబు. 2014-19 మధ్య కాలంలో అన్ని రంగాల్లో దూసుకెళ్లిందని సంక్షోభం నుంచే అవకాశాలు వెతుక్కున్నామని చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ కాలంలో పోలవరం, రాజధాని నిర్మాణ పనులు పరుగులు పెట్టించామని కానీ 2019 ఎన్నికల ఫలితాలతో పరిస్థితి మారిపోయిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తేనే దాడులు చేశారని ప్రజా వేదిక కూల్చివేతతోనే విధ్వంసక పాలన మొదలైందన్నారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని చంపే ప్రయత్నం చేసిందన్నారు. గత ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు ముఖ్యమంత్రి. గత ప్రభుత్వ విధానాల వల్ల అప్పుల భారం పెరిగిందని తలసరి రుణం భారం పెరిగిందని తలసరి ఆదాయం తగ్గిందని చెప్పుకొచ్చారు. మద్యం ఆదాయాన్ని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారని విధ్వంస పాలనపై ప్రజలు విసిగిపోయి గత ప్రభుత్వాన్ని భూ స్థాపితం చేసి కూటమికి అద్భుత విజయం అందించారన్నారు. ప్రజలు కొత్త ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వాటన్నింటినీ తాము నెరవేరుస్తామన్నారు. రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు సంతకాలు చేసి మాట నిలబెట్టుకుందన్నారు చంద్రబాబు. మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచామన్నారు. ఇవాళ అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించనున్నామన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రపంచంలో తొలిసారిగా స్కిల్ సెన్సస్ చేపడుతున్నట్లు తెలిపారు. '78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు నా శుభాకాంక్షలు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. వివిధ జాతులు, మతాలు, కులాలు కలిసి ఏకతాటిపై నడిచే అద్భుత దేశం మనది. ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ప్రగతిపథంలో సాగుతున్న మన దేశం, ప్రపంచానికే ఆదర్శం. అణగారిన వర్గాలను అక్కున చేర్చుకుంటూ, తాడితపీడిత ప్రజలకు అండగా నిలుస్తూ, బలహీనులకు ధైర్యాన్నిస్తూ ముందుకు సాగాలనేది పెద్దలు మనకు నేర్పిన పాఠం. అందుకు అనుగుణంగానే మనం అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి ఫలాలను అందరికి అందించే బృహత్ బాధ్యతతో ముందుకు సాగుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ ఈ స్వాతంత్ర్య దినోత్సవం జనజీవితాలకు కొత్త వెలుగులు పంచాలని మనసారా కోరుకుంటున్నాను' అంటూ ట్వీట్ చేశారు చంద్రబాబు.

## ఇంత దిక్కుమాలిన సీఎం ఎవరూ లేరు

పెట్టినా అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం అనే విధంగా నగ్నంగా తన నిజస్వరూపాన్ని ఈ రోజు బట్టబయలు చేసుకున్నడు. మేము మొదటి దఫాలో లక్ష రూపాయల రుణమాఫీ 35లక్షల మంది రైతులకు చేస్తేనే దాదాపు 17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా, 17,869 కోట్లు మాత్రమే అవుతాయా? ఈ ఒక్కవిషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్ధం అని తేలిపోతున్నది. మీరు దగా చేశారనన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి? ఏటిలో దుంకి ఎవరు చావాలి? నోటికి వచ్చినట్లు దిగజారుడు భాషలో బిఆర్ఎస్ ను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్దాలు నిజాలైపోవు. రేవంత్ రెడ్డి నువ్వు రైతు ద్రోహానికి మాత్రమే కాదు, దైవ ద్రోహానికి పాల్పడ్డావు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పి నువ్వు చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాని నీకు ఆ సంస్కారం లేదు. నీలో ఉన్నది వికారమే తప్ప, సంస్కారం కాదు. ముఖ్యమంత్రి స్థాయిలో నువ్వు మాట తప్పినందుకు ఆ దేవుళ్లు తెలంగాణ మీద ఎక్కడ ఆగ్రహిస్తారో, నువ్వు చేసిన పాపఫలితం ప్రజలకు ఎక్కడ శాపంగా మారుతుందో అని నేను ఆందోళనకు గురవుతున్నాను. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన తప్పుకు గాను, దైవ ద్రోహానికి గాను తెలంగాణ మీద ఆగ్రహించవద్దని ముక్కోటి దేవుళ్లకు మొక్కుతున్నా.ఆయన ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పిండో ఆ దేవుళ్లందరి దగ్గరికి త్వరలో నేనే స్వయంగా పోతా. రేవంత్ రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ఆ దేవుళ్లను ప్రార్థించి వస్తాను" అని హరీశ్ రావు అన్నారు.

## స్కిల్ యూనివర్సిటీ ఛైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా

డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన మహీంద్రా గ్రూపు సంస్థలకు ఛైర్మన్‌గా ఉన్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (ఆసియా-పసిఫిక్ అడ్వయిజరీ బోర్డు), హార్వర్డ్ గ్లోబల్ అడ్వయిజరీ కౌన్సిల్ అడ్వయిజరీ కమిటీ, ఆసియా బిజినెస్ కౌన్సిల్ వంటి అనేక ప్రతిష్టాత్మక సంస్థలకు సభ్యుడిగా ఉన్నారు. పద్మభూషణ్ తో పాటు ఆయన అనేక అవార్డులు అందుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమైన సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్‌పర్సన్ గా కొనసాగాలను కోరిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది.

## రుణమాఫీ చేసేశాం, హరీష్ రాజీనామా చెయ్యి

ఇచ్చినప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన సవాలును రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారని తెలిపారు. అయితే తాము ఇచ్చిన మాట మేరకు 2 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేశామని చీమూ నెత్తురు ఉంటే హరీష్ రావు రాజీనామా చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. "నీ మామ కేసీఆర్‌లాగే నీకు కూడా సిగ్గులేదనుకుంటే ఏట్ల దుంకి సావు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హరీష్ రావు ఛాలెంజ్ చేసినట్టుగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యి సిద్ధిపేటకు పట్టిన పీడ విరగడవుతుంది. నువ్వు ఎలాగూ రాజీనామా చేయవని నాకు తెలుసు కానీ. హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చిన ముక్కు నేలకు రాసి రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే కాంగ్రెస్‌కు సవాల్ విసిరి తప్పు చేశానని ఒప్పుకుని రైతులకు క్షమాపణ చెప్పు. లేదంటే రాజీనామ చెయ్యి. సిద్దిపేటలో నువ్వు ఎట్లా గెలుస్తావో నేను చూస్తా." అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.8 నెలల్లోపే 2 లక్షల రుణమాఫీని అమలు చేసిన చూపించామన్నారు రేవంత్ రెడ్డి. మరోవైపు రుణమాఫీ హామీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాలుగా స్వీకరించారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేకున్నా లెక్కలు వేసి అంకెలు కూడగుట్టి మరీ రుణమాఫీ చేసామని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసేందుకు అన్ని వేళలా కృషి చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు.

ఇదిలా ఉంటే ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2026కల్లా సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. అందుకు అవసరమైన నిధులను వరదల్లా పారించైనా గోదావరి నీళ్లతో జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మరోవైపు కేసీఆర్, కేటీఆర్ మీద కూడా రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని సీఎం మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ తమ అబద్దాలతో ఇప్పటికీ తెలంగాణ ప్రజలను అవమానిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే అసెంబ్లీలో 39 సీట్లు ఇస్తే లోక్ సభలో గుండు సున్నాతో ప్రజలు బుద్ధి చెప్పినా బుద్ధి రాలేదని తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ బతుకు బస్టాండ్ అయ్యిందని బంజారాహిల్స్ బస్టాండ్‌లో అడుక్కుతినే పరిస్థితి వస్తుందంటూ ఆరోపణలు చేశారు. లోక్ సభ ఎన్నికల తర్వాత కూడా కేటీఆర్‌కు బుద్ధి వస్తలేదని రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## సిద్దిపేట జిల్లా కార్యాలయాల సముదాయంలోజాతీయ పతాకావిష్కరణ

**సిద్దిపేట** జిల్లా కార్యాలయాల సముదాయంలోజిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ జాతీయ పతాకావిష్కరణ గావించారు..అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడు బ్రిటిషర్ల నుండి స్వాతంత్రాన్ని పొందడానికి ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని ఆత్యాగదనులందరినీ గుర్తు చేసుకుంటు వారి మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరు కృషిచేయాలని అన్నారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌ను ప్రారంభం

పేరుతో వేలకోట్లు దండుకుందన్నారు. కేసీఆర్, హరీష్ రావు బోగస్ మాటలు చెప్పారని విమర్శించారు. ప్రాజెక్టును పూర్తి చేయాలని కెసిఆర్ ఎప్పుడూ అనుకోలేదని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలను వదిలారు.

### ముగ్గురు నేతలు మూడు చోట్ల ప్రారంభోత్సవం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే సీతారామ ఎత్తిపోతల పథకం పంపు హౌస్, రాజీవ్ కెనాల్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించగా, కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. మరోవైపు అశ్వాపురం మండలం కొత్తూరులో సీతారామ ప్రాజెక్ట్ మొదటి పంపు హౌస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ములకపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.

### లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు..

సీతారామ ప్రాజెక్టు కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించే అవకాశం ఏర్పడనుంది. ఈ పథకం కింద దాదాపు 3.29 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు, 3.45 లక్షల ఎకరాల స్థిరీకరణ ఆయకట్టుకు మీరు ఇవ్వాలన్నది లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జలయజ్ఞం కింద నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునరాకృతిలో భాగంగా నిర్మాణంలో ఉన్న రెండు విత్తిపోతల పథకాలు స్థానంలో సీతారామకు గత కెసిఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2016 ఫిబ్రవరి 16న రూ7,926 కోట్లతో దేనికి పరిపాలన అనుమతిని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చింది. 2018లో ఈ అంచనా వ్యయం రూ.13,057.98 కోట్లకు పెరిగింది. ఇప్పటికే చేపట్టిన పనులకు పెరిగిన ధరలు, ఇంకా టెండర్లు పిలవాల్సిన డిస్ట్రిబ్యూటరీ పనులకు కలిపి సుమారు రూ.18,600 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు రూ.7,919 కోట్ల రూపాయలకు ఖర్చు చేయగా, సుమారు మరో రూ.10 వేల కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ పనులు చేసేందుకే ముందుకు సాగుతోంది. దీనివల్ల లక్షలాది ఎకరాలు సాగులోకి రావడం వలన రైతులకు మేలు జరుగుతుందన్నది ప్రభుత్వ అంచనా. ఈ జిల్లాలోని మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు సాగుతున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి ప్రభుత్వాన్ని ముందుకు వెళ్లేలా ఒప్పించారు.

## మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను . రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో స్వాతంత్ర సమర పోరాటంలో అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులర్పించి. వారి త్యాగాల పునాదుల మీదనే స్వాతంత్రం చిందించిందని వారి ఆశయాలను కొనసాగింపుగా ప్రతి పౌరుడు సన్మార్గంలో నడవాలని ఆర్ డి ఓ హనుమాన్ నాయక్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తన అమూల్యమైన ఉపన్యాసాన్ని ప్రసంగించారు. రెవెన్యూ డివిజన్లో ఉన్న పౌర సమాజం సత్ప్రవర్తనతో ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని వాళ్ల కుటుంబాలకు అవసరాలకు అనుగుణంగా మంచి నడవడితో స్వాతంత్ర వేడుకలకు నాంది పలికే విధంగా మెలిగాలని మహోన్నతుల ఆశయాలను కొనసాగించాలని అమరవీరుల ఆశయాల సాధనకు ఎల్లవేళలా పాటుపడాలని వారు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజయ్య, ఏవో రవీందర్, సూపరిండెంట్ గిరి, ఆర్ ఐ అనిల్ రెడ్డి ,ఆర్ ఐ త్రివేణి, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ పరిధిలోని న్యూ శివాలయం నగర్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, స్థానికులతో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుకుని దేశ స్వాతంత్ర్యోద్యమంలో అమరులైన వీరులను స్మరించుకున్నారు. ప్రతీ ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వై. సంతోష్ కుమార్, సిద్ధూ, సభ్యులు హరిబాబు, వినయ్ పాల్, కాలేరు తేజ, కాశీ విశ్వనాథ్, సతీష్, గొడుగు సునీల్ కుమార్, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకుంట ఆక్రమణలపై 'హైడ్రా' విశ్వరూపం

- ఐదంతస్తుల భారీ అపార్ట్ మెంట్లు(2) పూర్తిగా నేలమట్టం
- భారీ హిటాచీలతో రేయింబవళ్లు కొనసాగుతున్న కూల్చివేతలు
- బుధవారం సాయంత్రం నుండే రంగంలోకి దిగిన హైడ్రా టీమ్
- ఎర్రకుంటలో అక్రమ నిర్మాణాలను వదిలేది లేదని తేల్చిన హైడ్రా కమిషనర్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** బాచుపల్లి మండలంలోని ప్రగతినగర్ సర్వేనెంబర్ 134 లోని ప్రభుత్వ భూమిలోగల ఎర్రకుంట ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లు కబ్జాలకు గురవడం పట్ల హైడ్రా కన్నెర్రజేసింది. ప్రభుత్వ భూముల్లోని చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకాకుండా భవిష్యత్ తరాల కోసం పరిరక్షించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో చర్చించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ హైడ్రా పేరు వింటేనే ప్రస్తుతం కబ్జాదారులు, అక్రమ నిర్మాణదారుల వెన్నులో వణుకు పుడుతుంది. బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల సతీష్‌తో పాటు పలు కాలనీవాసుల ఫిర్యాదు మేరకు బుధవారం హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రధానంగా బాచుపల్లి, దుండిగల్ మండలాల పరిధిలో కబ్జాలకు గురైన చెరువులు, కుంటలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రగతినగర్ సర్వేనెంబర్ 134 ఎర్రకుంట చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను గుర్తించిన హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ కాలయాపన లేకుండా తన టీంకు వెంటనే కూల్చివేతలకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం సాయంత్రం నుండే హైడ్రా టీం రంగంలోకి దిగింది. గురువారం సాయంత్రానికి ఐదంతస్తుల రెండు భారీ భవనాలు(అపార్ట్మెంట్‌లు) పూర్తిగా నేలమట్టం అయ్యాయి. ఎర్రకుంటలో మిగిలిన భారీ అక్రమ నిర్మాణాలపై హైడ్రా సిబ్బంది భారీ హిటాచీలతో విరుచుకుపడుతూ పగలు, రాత్రి అని తేడాలేకుండా కూల్చివేత పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. గతంలో టౌన్‌ప్లానింగ్, ఎస్‌టీఎఫ్‌ల ఆధ్వర్యంలో మునుపెన్నడూ ఇంత పెద్ద ఎత్తున భారీ కూల్చివేతలు జరగలేదని, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందినప్పుడు తూతూ మంత్రంగా కూల్చివేతలు మాత్రమే జరిగేవని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పడిన ఆపరేషన్ హైడ్రా పనితీరు చూస్తుంటే భూకబ్జాదారులు, అక్రమ నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా నిజాంపేట్‌లోని ప్రింగ్ వ్యాలీ, మల్లంపేట్‌లోని లక్ష్మీశ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్, కత్వచెరువు, డి.పోచంపల్లిలోని కుడికుంటలో ఆక్రమణలపై కూడా భారీ స్థాయిలో కూల్చివేతలు జరుగనున్నట్లు ఎర్రకుంటను బట్టి మనకు తెలుస్తున్నది. ఏది ఏమైనా భవిష్యత్ తరాల బాగు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనకు అనుగుణంగా







ప్రభుత్వ చెరువులు, కుంటల పరిరక్షణకై ఏర్పాటు చేసిన ఆపరేషన్ హైడ్రా పనితీరుతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అధికారులకు లంచాలు ఇస్తే అన్నిటికీ సై

## - మల్కాజిగిరి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల జోరు - బఫర్ జోన్ లో వెలుస్తున్న నిర్మాణాలు
## - మల్కాజ్గిరి డిసిపి శ్రీనివాస్ యాదవ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అవినీతికి అంతులేదు







మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ అవినీతి అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అవినీతి అధికారుల అవినీతిని కట్టడి చేయడంలో ఈ అధికారులు ధైర్య సాహసాలు చేయకపోవడం విడ్డూరంగా మారింది. ఈ అధికారులకు లంచాలు ఇస్తే ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చేయడంలో వీళ్ళని మించిన సిద్ధహస్తులు లేరన్న విమర్శలు ఉన్నాయి. వీళ్లకు ఉద్యోగ ధర్మం కంటే లంచాల ఆశని చాలా అన్నట్లుగా ప్రతి అక్రమ నిర్మాణం వెనుక ఈ ఇద్దరి అధికారుల అవినీతి మామూలుగా లేదుగా మల్కాజిగిరి సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. మల్కాజిగిరి, మౌలాలీ, గౌతంనగర్, ఈస్టుఆనంద్ బాగ్, వినాయక్ నగర్, నేరేడ్ మెట్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలో నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నా లంచాలు తీసుకొని అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. బండచెరువు బఫర్ జోన్ లో విచ్చల విడిగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. సెల్లార్ నిర్మాణాలతో పాటు ఆదనపు అంతస్తుల నిర్మాణాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటంతో అక్రమి నిర్మాణాలకు అడ్డుఅదుపులేకుండా పోతుందని కాలనీవాసులు వాపోతున్నారు. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ లలో ఇష్టరాజ్యంగా అక్రమ కట్టడాలు వెలుస్తున్నా, మామూళ్లు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు పట్టించుకోవటం లేదనీ నోటీసులు జారీ చేశామంటూ చేతులు దులుపుకుంటున్నారు. అక్రమంగా రోడ్లు ఆక్రమించి కట్టడాలు చేపడుతున్నా, సెల్లార్లు, బహుళ అంతస్తులు లెక్కకులేనన్ని జరుగు తున్నాయి. వినాయక్ నగర్ డివిజన్‌పరిధిలోని సింహాద్రి నగర్, కాకతీయ నగర్, సఫిల్ గూడ ప్రధాన రహదారి లో అక్రమంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్న, బహుళ అంతస్తులు నిర్మాణం యదేచ్ఛగా జరుగుతున్నా పట్టించునే నాధుడే కరువైయ్యారు. ఎవరెవరికి చెందాల్సిన ముడుపులు వారికి చెందుతుంటే అక్రమ నిర్మాణాల గురించి అధికారులు ఎందుకు పట్టించుకుంటారంటూ స్థానికులు ప్రశిస్తున్నారు. నార్త్ జోన్ జోన్ కమిషనర్ రవి కిరణ్ సైతం బాధ్యతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి అవినీతి అధికారులపై పత్రికలో కథనాలు వచ్చిన స్పందించడం లేదని కనీసం అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో వీళ్ళు ఆడింది ఆటపాడింది పాటగా అవినీతి దండ హాయిగా జరుగుతుందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మల్కాజిగిరి సర్కిల్ లో వెలుస్తున్న అక్రమ కట్టడాల నియంత్రనకు తగిన చర్యలు తీసుకొని ఇద్దరు అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారని స్థానికులు కోరుతున్నారు.



# బస్సుల బుకింగ్‌పై 10% శాతం రాయితీ




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** టి జి ఎస్ ఆర్ టి సి బస్సులను శ్రావణమాసం శుభ ముహూర్తాల సందర్భంగా పండుగలు శుభకార్యక్రములకు, పెళ్లిళ్లకు బస్సులు బుకింగ్ చేసుకున్న వారికి 10% రాయితీ సౌకర్యం కల్పించినట్లు ఓ ప్రకటనలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా వందనం చేసిన తరువాత డిప్యూటీ ఆర్ ఎం (ఓ ) కే పి కవిత రుపులా తెలియజేపరిచినారు. అదే విధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలు తమ ప్రయాణాన్ని టీజీఎస్ ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకుని సురక్షితంగా, సుఖంగా, సంతోషంగా జరుపుకోవాలని ప్రజలను కోరడమైనది. రాఖీ పౌర్ణమి రోజున ప్రయాణికుల ఉధృతి అధికంగా ఉంటుంది. కాబట్టి భద్రతాపరమైన జాగ్రత్తలు పాటిస్తూ ఓపిక, సహనంతో ఆర్టీసీ సిబ్బందితో సహకరించి తమ ప్రయాణాన్ని సఫలికృతం చేసుకోవాల్సిందిగా కోరినారు.

# రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు

- స్వయంగా స్వాగతించిన గవర్నర్ జిష్ణుదేవ్
- రెండ్రోజుల పర్యటకు ఢిల్లీకి సిఎం రేవంత్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** పంద్రాగస్టును పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిష్ణుదేవ్ తేనీటి విందు ఇచ్చారు. ఎట్‌హోమ్ కార్యక్రమం నిర్వహిచడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పలువురు హాజరయ్యారు. అలాగే పలువురు అధికారులు, ఇతర నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వగర్నర్ దంపతులు స్వయంగా ఆహుతను ఆహ్వానించారు. ఇదిలావుంటే కార్యక్రమానికి విపక్ష బిఆర్‌ఎ÷– దూరంగా ఉంది. ఇకపోతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రెండ్రోజులపాటు పర్యటించి వివిధ కంపెనీలతో భేటీ కానున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అధిష్ఠానం పెద్దలతో మాట్లాడనున్నారు. ఇటీవలే అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం మరోసారి ఢిల్లీకి వెళ్లనుండడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆపిల్, ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వారితో చర్చించనున్నారు. అలాగే శనివారం రోజున కాంగ్రెస్ హై కమాండ్‌తో భేటీ కానున్నారు. నూతన పీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనియా గాంధీని ఆహ్వానించనున్నారు. అలాగే వరంగల్‌లో నిర్వహించే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తారు. అదే రోజు సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# మరో రెండేళ్లలో సీతారామ పూర్తి

- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



**భద్రాద్రి కొత్తగూడెం (ప్రశ్న న్యూస్):** సీతారామ ప్రాజెక్టును ఆగస్టు 15, 2026నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి కృష్ణా పరీవాహక ప్రాంతానికి నీళ్లు తరలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు మీడియాతో మాట్లాడారు. గురువారం సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క ప్రారంభించారు. మొదటి పంప్‌హౌస్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించగా, ములకలపల్లి మండలం కమలాపురం వద్ద మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 'గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు డీపీఆర్ చూస్తే 39శాతం పనులు మాత్రమే చేసినట్లు తెలుస్తోంది. కమీషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టుకు మోటార్లు పెట్టారు. గత ప్రభుత్వం కుక్క గోతులు తవ్వింది తప్ప డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో రిజర్వాయర్ నిర్మించడం తెలియలేదు. స్వయంగా రోళ్లపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మాజీ సీఎం కేసీఆర్ దాన్ని కనీసం పట్టించుకోలేదు' అని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల హైడ్రాలజీ క్లియరెన్స్ తెచ్చిన ఘటన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సీడబ్ల్యూసీ అప్రూవల్ మరో పది రోజుల్లో రానున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు ప్రారంభించామని, ఆగస్టు 15, 2026నాటికి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ. 1.81లక్షల కోట్లు ఖర్చు పెట్టి కూడా సాగునీళ్లు ఇవ్వడంలో విఫలం అయ్యిందని ఆయన మండిపడ్డారు. నాగార్జున సాగర్ నీళ్లు రాని సమయంలో రాజీవ్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లతో ఆయకట్టు స్థిరీకరణ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588